అందుబాటులో శనగ విత్తనాలు

గాంధారి, అక్టోబర్ 15: రైతుల కోసం శనగ విత్తనాలను అందుబాటులో ఉంచామని గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పెద్దబూరీ సాయికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగిలో శనగ పంట సాగుచేసే రైతులకు 25 కిలోల బస్తాను రూ.1865కు అందజేస్తామని పేర్కొన్నారు. అవసరం ఉన్న రైతులు సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బెల్టు దుకాణంపై దాడి

మల్లూర్‌లో స్వాధీనం చేసుకున్న మద్యం

నిజాంసాగర్, అక్టోబర్ 15: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని మల్లూర్ గ్రామంలో శనివారం రాత్రి నిజాంసాగర్ ఎస్సై రాజశేఖర్ ఓ బెల్టుదుకాణంపై దాడి చేశారు. అనుమతి లేకుండా గ్రామంలో బెల్టు దుకాణం నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు సురేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంజని గ్రామంలో..

పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 15:పెద్ద కొడప్‌గల్ మండలంలోని అంజని గ్రామంలో బెల్టుషాపుపై పోలీసులు ఆదివారం దాడిచేశారు. ఈ సందర్భంగా 3.9లీటర్ల బీరు, 0.72 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై కోనారెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎస్సై రాములు, సిబ్బంది ఉన్నారు.

కామారెడ్డిలో దుర్గామాత విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు

దోమకొండలో మంగళ హారతులతో మహిళలు

రాజంపేటలో అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు

కొలువుదీరిన అమ్మవారు

దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 15 : జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రత్యేక మండపాలతోపాటు పలు ఆలయాల్లో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండపాల నిర్వాహకులు అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. దుర్గామాత సన్నిధిలో పలువురు భక్తులు మాలధారణ చేశారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

గోర్గల్‌లో పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభ- రాజు దంపతులు

బాన్సువాడ జ్ఞాన సరస్వతీ ఆలయంలో శంభురెడ్డి-ప్రేమల దంపతులు

ఎల్లారెడ్డిలో మాలను ధరిస్తున్న భక్తుడు

బాన్సువాడలో మాలను వేస్తున్న వేద పండితుడు పురుశోత్తం

జంగంపల్లిలో పూజలు చేస్తున్న మాలధారులు

ఎల్లారెడ్డిలో 108 కలశాలతో శోభాయాత్ర

ఎల్లారెడ్డిలో కలశాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న జంటలు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 15: దుర్గా నవరాత్రుల ప్రారంభం సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలో ఆదివారం వాసవీ కన్యకాపరమేశ్వరికి అభిషేక కలశాలతో 108 వైశ్యజంటలు శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక పోచమ్మ ఆలయాన్ని చేరుకున్న దంపతులు లలితా చాలీసా, కన్యకా పరమేశ్వరి చరిత్ర, లక్ష్మీ అష్టకం, కన్యకాష్టకం పారాయణం చేసిన అనంతరం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో వేద పండితుడు కొండంబొట్ల రాజేశ్వర శర్మ, వైశ్య సంఘం అధ్యక్షుడు ముత్యపు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి ఓర విఠల్, కోశాధికారి ఉప్పల సంతోష్‌కుమార్, సభ్యులు పడిగెల హరిప్రసాద్, కంచర్ల బాల్‌కిషన్, ఉప్పల రామకృష్ణ, సిద్ధి చక్రధర్, కైల శ్రీనివాస్, గౌత నాగరాజు, నంగునూరి శ్రీనివాస్, మాశెట్టి కృష్ణమూర్తి, కాపర్తి శ్రీధర్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీఆర్ఎస్ యువ నాయకుడు హరీశ్‌షిండే

క్రీడలతో మానసికోల్లాసం

పిట్లం, అక్టోబర్ 15: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని బీఆర్ఎస్ యువ నాయకుడు హరీశ్ షిండే అన్నారు. పిట్లంలో నిర్వహించే తెలంగాణ క్రికెట్ టోర్నీని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం యువకులకు క్రీడల్లో ఆసక్తిని పెంపొందించేలా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మించిందని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రతి గ్రామానికీ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు వేణుమాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు

రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ సీఈ మోహన్‌నాయక్

గాంధారి, అక్టోబర్ 15: మండలంలోని పొతంగల్ కలాన్ గేట్ నుంచి చందనాయక్ తండా వరకు కామారెడ్డి – బాన్సువాడ ప్రధాన రహదారిపై చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ (సీఈ) మోహన్‌నాయక్ ఆదివారం పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన కల్వర్టులు, మొరం పనులను తనిఖీ చేశారు. రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ రవిశంకర్, ఏఈ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

శబరిమాత ఆశ్రమంలో పూజలు

తాడ్వాయి, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో భక్తులు శనివారం రాత్రి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి శనివారం ఆశ్రమానికి భక్తులు చేరుకున్నారు. రాత్రి మాతా పాదుకల పూజ చేశారు. అనంతరం పల్లకీ సేవను నిర్వహించారు. ప్రత్యేక ఏర్పాటుచేసిన వేదికపై రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పోటాపోటీగా భజనలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

భజన చేస్తున్న భక్తులు

అంజని చౌరస్తా వద్ద తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

పిట్లం/ పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 15: పిట్లంలోని జాతీయ రహదారిపై వాహనాలు, ఆర్టీసీ బస్సులను ఎన్నికల బృందం ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం అధికారి సాయాగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని అంజని చౌరస్తా వద్ద ఎస్సై కోనారెడ్డి ఆధ్వర్యంలోవాహనాల తనిఖీ చేపట్టారు.

కేబుల్ ఆపరేటర్లకు

భద్రత కల్పించాలి

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 15: ప్రభుత్వాలు కేబుల్ ఆపరేటర్లకు భద్రత కల్పించాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం లింగంపేట మండల అధ్యక్షుడు అశోక్ అన్నారు. లింగంపేటలోని పెద్దమ్మ గుడి ఆలయం వద్ద ఫ్రెండ్స్ డిజిటల్ కేబుల్ ఆపరేటర్ల సంఘ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన భైరయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఆపరేటర్లకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. సంఘ సభ్యులు బాబు జ్ఞన్, రమేశ్, రాజు, లచ్చయ్య, ప్రవీణ్‌రెడ్డి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కేబుల్ ఆపరేటర్లు